జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 17 | జనవరి | 2025 ◆ పేజీలు : 8

## మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు

జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు వార్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

అట్టహాసంగా ప్రారంభం అయినా వార్షిక జిల్లా పోలీసు క్రీడలు

రెండు రోజులపాటు కొనసాగనున్న క్రీడా పోటీలు.

వాలీబాల్, రన్నింగ్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ



2లో...

## పంచాయతీల్లో పథకాలకు అర్హుల జాబితా ప్రదర్శించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# అర్హుల ఎంపిక సర్వే...
# త్వరితగతిన పూర్తి చేయాలి

*కరీంనగర్ బ్యూరో, జనవరి 16, (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలుకు అర్హుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హుల జాబితాను గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేలను పరిశీలించారు. రైతు భరోసా సర్వే ఏ విధంగా చేస్తున్నారని ఏఈఓను, కొత్త రేషన్ కార్డు సర్వే గురించి గ్రామ కార్యదర్శిని పలు వివరాలు అడిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు ఎంపికైన అర్హుల జాబితాను గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని

మిగతా 2లో...





# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, జనవరి 16, (ప్రజాజ్యోతి)*

జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శ్రీలక్ష్మి, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల రెండో తేదీ నుంచి పదో తేదీ వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు

మిగతా 2లో...

## కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు..

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



*సుల్తానాబాద్ జనవరి 16 (ప్రజాజ్యోతి)*

సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని పూసల 13 వార్డ్ లో ప్యాకేజీ –8 ద్వారా టి యు ఎఫ్ ఐ డి సి ₹ 38 లక్షల రూపాయల అంచనాతో నిర్మించబోయే నాలుగు సీసీ రోడ్లు, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

మిగతా 2లో...



## కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు..

(మొదటి పేజీ తరువాయి...)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ...అన్ని రంగాల్లో సుల్తానాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రూ.15 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. అవినీతికి తావు లేకుండా నాణ్యతతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. మరో ఆరు మాసాల్లో ఈ పనులు పూర్తవుతాయని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో అప్పటి పాలకులు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పట్ల సవతి తల్లి ప్రేమ చూపారని చెప్పారు. అలాగే ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని ఆయన కోరారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఈ పనులు ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో పట్టణ రూపురేఖలను మార్చే అనేక అభివృద్ధి పనులను చేపడతామని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరి మహేందర్, డి.దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, సిద్ధ తిరుపతి, ఆరెపల్లి రాజేందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను దారి మళ్లించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూలైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫైరింజన్ కూడా అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓ వెంకటరమణకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్, విటమిన్ సీ మాత్రలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద చేసే ఉచిత వైద్య పరీక్షల గురించి భక్తులకు తెలిసేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.డెకరేషన్ కోసం చెట్లను తొలగించవద్దని అధికారులను ఆదేశించారు.బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి సేవ చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ కలెక్టర్ కు వివరించారు. భక్తులకు రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, నగర పాలిక కమిషనర్ చాహత్ బాజ్పేయి, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అర్హుల ఎంపిక సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులకు స్పష్టం చేశారు. సాగుకు యోగ్యం లేని భూములను, వివిధ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సేకరించిన భూములను, నాలా కన్వెన్షన్ చేసిన భూములు, లేఅవుట్ ఉన్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూములు, పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు వంటివి రైతు భరోసా నుండి తొలగించాలని స్పష్టం చేశారు.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ పరిస్థితులను పరిశీలించి అర్హులకు మాత్రమే రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఉన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షునికి మాజీ ఎమ్మెల్యే సన్మానం



**చొప్పదండి, జనవరి 16 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన చిల్ల శ్రావణ్ కుమార్ ను మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ గురువారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లు గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా కార్యకర్తలకు అండగా ఉండి చొప్పదండిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కొలిమికుంట మాజీ ఎంపీటీసీ కోటేష్, ఎడవల్లి రాజారామ్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, చల్లా అనూష్, చీకటి పవన్, రాపల్లి రంజిత్, గుజ్జేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు






**జగిత్యాల బ్యూరో జనవరి 16 ప్రజా జ్యోతి:**

క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం నందు జిల్లాలోని నాలుగు బృందాలుగా ఉన్నటువంటి ఉంటూ చక్కటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని క్రీడాకారులైనటువంటి వారు పరిట మైదానం చుట్టూ తిరిగి ఎస్పి గారికి అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు మాట్లాడుతూ.. మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు.తదుపరి రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ గారు ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ముఖ్యంగా ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, రాములు, రంగారెడ్డి, ఏ.ఓ శశికల, డిసిఆర్ బీ, ఎస్ బి ఐ టి కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీ ఖాన్, సి.ఐ లు రాం నరసింహారెడ్డి, వేణుగోపాల్, రవి, కృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి, సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, రామకృష్ణ, వేణు మరియు ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యువకుల స్వచ్ఛభారత్




**చొప్పదండి, జనవరి 16 (ప్రజా జ్యోతి):**

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర , నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్ పరిసరాలలో స్వచ్ఛభారత్ (శ్రమదానం) కార్యక్రమాన్ని వెటర్నరీ డాక్టర్ శశికాంత్, అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ రాము వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నవతరం యూత్ సభ్యులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ చల్లా అనూష్, జిట్ట కుమార్, అర్ధవిల్లి శ్రీనివాస్, మునిగంటి రాజు, కొత్త అఖిల్, వడ్లకొండ ఆకాష్, అజయ్, వెంకటేష్, నిఖిల్, శేఖర్, కైఫ్, సిద్ధార్థ, జగదీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సాయం



**చొప్పదండి, జనవరి 16 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణానికి చెందిన జాగిరి రాజయ్య (70) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా పేద కుటుంబం కావడంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం గురించి స్థానిక రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించారు. సమితి సభ్యుడు, దాత బొల్లం ప్రవీణ్ స్పందించి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారామ్, సభ్యులు పడకంటి కృష్ణ కాంగ్రెస్ నాయకులు పెరుమళ్ళ గంగయ్య, ముద్దం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



**చొప్పదండి, జనవరి 16 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష కోసం తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఉమ్మడి జిల్లాలో ఆరవ తరగతిలో ప్రవేశానికి 6,806 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 18న జరగబోయే ప్రవేశ పరీక్షకు కావలసిన ఏర్పాట్లను గురువారం జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో పూర్తి చేశారు. కార్యక్రమానికి ఇన్చార్జి డిఇఓ అశోక్ రెడ్డి అధ్యక్షత వహించారు. పరీక్ష కేంద్రాలలో పోలీస్ బందోబస్తు, ఆరోగ్య నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి తగిన ఆదేశాలు జారీ చేశారని నవోదయ ప్రిన్సిపల్ పి. మంగ తాయారు తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు ఉదయం 10 గంటలకు ఏదేని గుర్తింపు కార్డు, హాల్ టికెట్ తో హాజరు కావాలని సూచించారు.

# ఎమ్మెల్యేపై సుంకె వ్యాఖ్యలు అనుచితం

**చొప్పదండి, జనవరి 16 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్ వైఖరిని మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ఖండించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మేడిపల్లి సత్యంను అనే స్థాయి నీది కాదని, ఐదు సంవత్సరాలు అధికారం లో వుండి చొప్పదండి అభివృద్ధి కి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయని నువ్వు మాట్లాడుతున్నావా అని విమర్శించారు. 10సంవత్సరాలు అధికారంలో వుండి రామడుగు బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకోలేదన్నారు. కానీ ఎమ్మెల్యే అక్కడి రైతులతో మాట్లాడి మూడే మూడు రోజులలో బ్రిడ్జి రాకపోకలు సాగేలా చేసి నాలుగు మండలాల ప్రజల కష్టాలను నెరవేర్చిన గొప్ప నాయకుడన్నారు. నీతి నిజాయితీలకు మారు పేరు మా సత్యం అన్న, నీలా ప్రతి పనిలో కమిషన్ తీసుకునే వాడు కాదని ఎద్దేవా చేశారు. పేదల కొరకు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ఇవ్వడానికి కూడా కమిషన్ తీసుకున్న నువ్వు కూడా స్థాయి గురించి మాట్లాడుతుంటే నవ్వస్తుందన్నారు. ఇంకోసారి మేడిపల్లి సత్యం గురించి మాట్లాడితే ఊరుకోబోమని, నీ స్థాయి మరచి పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే నిన్ను వదిలేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, వొళ్లల కృష్ణహరి, మావురపు రాములు తోడేటి డేవిడ్ మార్కెట్ డైరెక్టర్స్ పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, కొట్టే చంద్రయ్య, దూస కైలాసపతి, కనుమల్ల రాజశేఖర్, గంగారాం, విద్యాసాగర్, పెద్ది శ్రీనివాస్, జహంగీర్, చిల్ల శంకర్, నూనె చందు, కళ్యాణపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా కాత తిరుపతి నియామకం...

**ఫిబ్రవరి 7న జరిగే మహాసభను విజయవంతం చేయాలని పిలుపు...**

**గ్రామాల వారిగా ఇంచార్జ్ లను నియమించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు..**



**చిగురుమామిడి జనవరి 16 (ప్రజాజ్యోతి)**

ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న లక్ష్యంతో గ్రామాల వారిగా ఇన్చార్జిలను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ కాతా మల్లయ్య, మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా రామంచ గ్రామానికి చెందిన కాత తిరుపతి నియమించినట్లు మండల ఇంచార్జ్ కాత మల్లయ్య, మండల అధ్యక్షులు దొబ్బల బాబు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మండల ఇన్చార్జి కాత మల్లయ్యకు, మండల అధ్యక్షుడు దొబ్బల బాబుకు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంచల నవీన్ కు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు నాయకులకు కాత తిరుపతి ధన్యవాదాలు తెలిపారు. కాత తిరుపతి మాట్లాడుతూ 30సంవత్సరాల సుదీర్ఘ దండోరా ఉద్యమ ప్రస్థానంలో వెయ్యి గొంతులు లక్ష డబ్బులు మహాసభ చాలా ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విద్య వేతలు మేధావులు రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపి విజయవంతం చేయాలని తిరుపతి కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా జిల్లా అధ్యక్షులు చంచల నవీన్, జిల్లా కార్యదర్శి ఎడెల్లి సంపత్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మట్టెల లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు జిలల్లేల రమేష్, మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆది మల్లయ్య, దొబ్బల కుమార్, పైసా చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా కర్ర సత్య ప్రసన్న రెడ్డి

**నియమించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు**

**శుభాకాంక్షలు తెలిపిన మండల మహిళ అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్**



**ఇల్లందకుంట, జనవరి 16, ప్రజాజ్యోతి:**

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా రామడుగు మండలంలోని గోపాలరావు పేట గ్రామానికి చెందిన కర్ర సత్యప్రసన్న రెడ్డి రెండోసారి నియామకం అయినట్లు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు ప్రకటన లో పేర్కొన్నారు.. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా రెండవసారి నియామకం అయిన కర్ర సత్య ప్రసన్నరెడ్డి కి ఇల్లందకుంట మండల మహిళ అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి గతంలో ఎంపీటీసీ గా, తాజా మాజీ సర్పంచ్ గా 2022లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు... ఈ రెండు సంవత్సరాల కాల వ్యవధిలో మహిళ సభ్యుల సభ్యత్వాలను పెంపొందించడంతో పాటు గత ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో తనవంతు కృషిని చేస్తూ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులను సమన్వయపరుస్తూ పార్టీ అభివృద్ధికి ఎప్పటికప్పుడు తోడ్పడుతున్నందుకు పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని మరోసారి సత్యప్రసన్న రెడ్డి కి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావుకు ఇల్లందకుంట మండల మహిళ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు..

## "ఆరోగ్య మహిళ" క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్ బ్యూరో, జనవరి 16, (ప్రజాజ్యోతి)**

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సదాశివపల్లి కూడలిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. క్యాంపునకు హాజరైన మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరు నెలల తరువాత మళ్లీ ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాలు, వార్డులలో క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పాల్గొన్నారు.

## చిగురుమామిడి డిప్యూటీ తహసీల్దార్ గా స్వరూపరాణి...

**చిగురుమామిడి జనవరి 16 (ప్రజా జ్యోతి)**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి డిప్యూటీ తహసీల్దార్ గా తాడ స్వరూప రాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ కలెక్టరేట్ లో భూసేకరణ విభాగం (ఎస్డీసీ)లో డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వర్తించిన స్వరూప రాణి ఇటీవల జరిగిన బదిలీల్లో చిగురుమామిడికి బదిలీపై వచ్చినట్లు తహసీల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు. తన పరిధిలో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని వారు కోరారు. డిప్యూటీ తాసిల్దార్ గా బదిలీపై వచ్చిన స్వరూప రాణికి కార్యాలయం ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.

## శబరిమలకు తరలి వెళ్లిన అయ్యప్ప దీక్షస్వాములు...

**33సంవత్సరాలుగా అయ్యప్ప మాలదీక్షలో శేషం నరసింహ చార్యులు..**

**చిగురుమామిడి జనవరి 16 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి, సుందరగిరి, హుస్నాబాద్ గ్రామల అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు తరలి వెళ్లారు. 33సంవత్సరాల దీక్ష వహించిన సుందరగిరి గ్రామానికి చెందిన గురుస్వామి శేషం నరసింహ చార్యులు ఆధ్వర్యంలో శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప స్వాములు స్వామికి ప్రత్యేక పూజలు ఆచరించి, ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరిన వారిలో మరంగంటి రంగాచార్యులు, బుల్లి రంజిత్ కుమార్, రాజకుమార్, గోపీనాథ్, సంపత్ రెడ్డి, సుధీర్ కుమారచార్యులు తరలి వెళ్లారు. సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మండపంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాహనాల్లో శబరిమలకు తరలి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులు మండపానికి రావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరేసి పోయింది. స్వామియే అయ్యప్పో, అయ్యప్పో స్వామియే అంటూ అయ్యప్ప నామస్మరణంతో ఆలయం మార్మోగింది.





# ప్రజాక్షేత్రంలో... ఒకే ఒక్కడు వొడితల ప్రణవ్

- ఓడిన అభ్యర్థి మల్కాజిగిరిలో.. గెలిచిన అభ్యర్థి కాంట్రవర్సీలో..
- ఓటమి చెందిన ప్రజలకు అండగా ప్రణవ్
- కాంట్రవర్సీలకు దూరంగా... కార్యకర్తలకు దగ్గరగా...
- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వొడితల
- కష్టపడ్డ కార్యకర్తలకు పదవులే లక్ష్యంగా ప్రణవ్
- తన మంచితనమే కొంప ముంచుతుందా...?



**హుజురాబాద్ నియోజకవర్గం లో గత అసెంబ్లీ ఎన్నికలతో అరంగేట్రం చేసిన వొడితల వారసుడు సౌమ్యుడు యువ నాయకుడు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వయసులో చిన్నవాడే కానీ గుణంలో పెద్దవాడు అనిపిస్తూ విమర్శకుల నుండి సైతం ప్రశంసలు పొందుతూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న ఒకే ఒక్కడు వొడితల ప్రణవ్ అనేలా తన పొలిటికల్ మార్క్ తో కొత్తదనం చూపిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్నాడు. వొడితల ప్రణవ్ నియోజకవర్గంలో తొందరపాటు ఆలోచనలు లేకుండా దూర దృష్టి తో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందరి మాటలు వింటూనే ఎవరికి ఏం. కావాలో ఎప్పుడు ఏం చేయాలో మదిలో పెట్టుకుని సమయం వచ్చినప్పుడు వారికి సరైన అవకాశం కల్పించడంలో ప్రణవ్ తన మార్కు రాజకీయం చూపిస్తున్నాడు. సమస్య ఉన్న వారు తనను ద్వేషించిన వారికి కూడా సహాయం అందిస్తూ సమస్యకు పరిష్కారం చూపిస్తూ నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరువ చేయుటకు కృషి చేస్తున్నారు...**

◆ జమ్మికుంట, ప్రజాజ్యోతి

### ఓడిన అభ్యర్థి మల్కాజిగిరిలో.. గెలిచిన అభ్యర్థి కాంట్రవర్సీలో..

హుజురాబాద్ నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేయగా గెలిచిన అభ్యర్థి తమ పార్టీ అధికారంలో లేదని అభివృద్ధికి నిధులు రావడంలేదని ఏదో ఒక కాంట్రావర్సీ తో నియోజకవర్గ అభివృద్ధి పక్కన పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయడమే తన ఏజెండాగా పెట్టుకొని కార్యకలాపాలు నిర్వహిస్తుండగా...గత 20సంవత్సరాలుగా నియోజకవర్గంలో అభివృద్ధి చేసినప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలు అయిన ప్రధాన పార్టీ అభ్యర్థి నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలు పక్కనపెట్టి మరో అతిపెద్ద నియోజకవర్గం కి ప్రాతినిధ్యం వహిస్తూ హుజురాబాద్ నియోజకవర్గం వదిలి వెళ్ళాడు. నియోజకవర్గ ఎన్నికల్లోకి తక్కువ సమయంలో ముందుకు వచ్చినప్పటికీ గతఎన్నికలతోపోల్చుకుంటేకాంగ్రెస్‌కి 53వేల ఓట్ల భారీ మెజార్టీని అందించి మూడవ స్థానంలో నిలబెట్టినప్పటికీ నమ్ముకున్న ప్రజలకుకార్యకర్తలకుతనవంతుగాప్రభుత్వపథకాలను చేరువ చేయాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో అందరికి అందుబాటులో ఉంటూ పని చేసేయువనాయకుడుగా "ఒకేఒక్కడిగా" పేరు తెచ్చుకుంటూ హుజురాబాద్ నియోజకవర్గంలో లో ప్రతికూలమైన వాతావరణం ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సూచనలతో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సలహాలతో నియోజకవర్గంలో అందర్నీ సమన్వయపరుస్తూ నాయకులను కార్యకర్తలను ఏకతాటిపై తీసుకువచ్చి పార్టీని గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడంలో ఎంతో కష్టపడుతూ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందించడంలో ఎప్పటికప్పుడు దరఖాస్తులను స్వీకరిస్తూ ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు.

### కష్టపడ్డ కార్యకర్తలకు పదవులే లక్ష్యంగా ప్రణవ్ :

నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా పార్టీ అధికారంలోలేకున్నాపార్టీని వదలకుండా పార్టీ అభివృద్ధికి బలోపేతానికి పనిచేసిన కార్యకర్తలను గుర్తిస్తూ నియోజకవర్గంలో ఉన్ననామినేటెడ్ పదవులకు సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తూ పదవులను అందించడమే లక్ష్యంగా వొడితల ప్రణవ్ పనిచేస్తున్నారు.. గత మూడు సంవత్సరాల నుండి నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్,కమలాపూర్ మార్కెట్ కమిటీలలో ఎవరికి అన్యాయం జరగకుండా పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తూ వారికి అండగా నిలిచారు. ఆశావహులకు ఆశించిన పదవులు రాకుంటే వారికి రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని ఎవరు అసంతృప్తిగా ఉండొద్దని కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్నారు.. నియోజకవర్గం లో ఇటీవల ఉన్న ఐదు మండలాలలో పార్టీ మండల అధ్యక్ష పదవులు కార్యకర్తల అందరి ఆమోదయోగ్యంగా ఉండే విధంగా పదవులను భర్తీ చేస్తూ నియమించారు..కరీంనగర్ జిల్లాలో ఏకైక పెద్ద దేవస్థానం తెలంగాణలో అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామిదేవస్థానంధర్మకర్తల కమిటీ ని కూడా కార్యకర్తలందరితో సమన్వయంగా ఏర్పడి కమిటీని నియమిస్తున్నట్లు సమాచారం ఎవరికైనా అనుకున్న స్థాయిలో పదవులు రానట్లయితే భవిష్యత్తులో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించేందుకు హామీ ఇచ్చినట్లు కార్యకర్తలలో సమాచారం..

### తన మంచితనమే వొడితల కొంప ముంచుతుందా...?

నియోజకవర్గంలో తనను ద్వేషించిన వారికి కూడా సహాయం చేసే గొప్ప మనసున్న వొడితల ప్రణవ్..ఏ గ్రామం నుండైన పని కావాలని వొడితల గడప తొక్కిన కాదనకుండా తెలియని వ్యక్తులైన తెలిసిన కార్యకర్తలైన తన పార్టీ అయినా పక్క పార్టీ కార్యకర్తలైన సహాయాన్ని అడిగితే కాదనకుండా తనతో అయ్యే పనులు చేసి పెడుతూ మచ్చలేని నాయకుడిగా ప్రణవ్ పేరు పొందుతున్నారు.. నియోజకవర్గంలో తక్కువగా మాట్లాడుతూ ఎక్కువగా పనులు చేయాలని ప్రణవ్ లక్ష్యం గా పెట్టుకున్నారు.. కొన్ని నిర్ణయాలతో తాత్కాలికంగా బాధపడ్డ శాశ్వత పరిష్కారం ప్రజలకు అందించడమే లక్ష్యంగా పని చేస్తూ వెళ్తున్నారు.. తాజా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీలో, వివిధ మండల కమిటీలో పదవులు రాని కొంతమంది కార్యకర్తలు నిరాశతో రెండు వర్గాలుగా ఏర్పడి బల్మూరి వస్తే తమకు న్యాయం జరుగుతుందని ప్రణవ్ తమను



విస్మరించడం జరుగుతుందని కొందరినీకి మాత్రమే పదవులు కట్టబెడుతూ సీనియర్లను పక్కన పెడుతున్నారని కోపంతో బల్మూరి వద్దకు వెళ్తూ నియోజకవర్గంలో మళ్లీ మీరే కొనసాగాలని కోరుతున్నారని సమాచారం ...వాస్తవంగా వొడితల ప్రణవ్ కి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి మధ్య అంతర్గత కుమ్ములాటలు ఏమీ లేకపోయినప్పటికీ భవిష్యత్తులో బల్మూరి నియోజకవర్గానికి వస్తున్నాడని ప్రభుత్వం కూడా అతనికి మద్దతు తెలుపుతుందని నియోజకవర్గంలో గందరగోళం సృష్టిస్తున్నారు... గతంలో చూసినట్లయితే బల్మూరి నియోజకవర్గ పర్యటన చేసిన క్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ని కలిసి పనులు చేపించుకోవాలని తనను కాదని ఎలాంటి పనులు నియోజకవర్గం నుండి నేరుగా చేయనని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. కాగా సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామన బల్మూరి ప్లెక్సీలు ఏర్పాటు చేసి నియోజకవర్గానికి రాబోయే ఎన్నికల్లో బల్మూరి వస్తున్నాడని నియోజకవర్గ ప్రజల దృష్టి మల్లే విధంగా కొంతమంది వ్యక్తులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినప్పటికీ బల్మూరి కి వొడితల మధ్య ఎలాంటి అంతర్గత కుమ్ములాటలు లేవని బహిరంగంగా చెప్పినప్పటికీ కార్యకర్తలు మాత్రం కొందరు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు.. దీనికి కారణం వొడితల ప్రణవ్ సౌమ్యంగా, మంచితనంగా ఉండడమే కారణమని భవిష్యత్ లో అదే అతని కొంప ముంచే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు..

# నీడలేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు





**– అధికారులు సమన్వయంతో,సమర్థవంతంగా సర్వేను నిర్వహించండి**

**– మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్**

*మల్లాపూర్ డిసెంబర్ 16,ప్రజాజ్యోతి:*

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు సమన్వయంతో,సమర్థవంతంగా నిర్వహించాలని మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు రైతు భరోసా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల యొక్క సర్వేలో భాగంగా మల్లాపూర్ మండలంకేంద్రంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ మేరకు ఆర్డీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల యొక్క సర్వేలో అధికారులు సమన్వయంతో,సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశి కుమార్,ఎమ్మార్వో వీర్ సింగ్, ఎంపీఓ జగదీష్,ఆర్ఐ సురేష్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న పెద్దపెల్లి జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక

**గ్రామ గ్రామాల్లో మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయండి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ**



*సుల్తానాబాద్ జనవరి 16 (ప్రజా జ్యోతి)*

ఎస్సీ వర్గీకరణ బిల్లును సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ బిల్లును స్వాగతిస్తున్నామని సానుకూలంగా తెలియపరచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ అన్నారు గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని ఐ బి గెస్ట్ హౌస్ లో మాట్లాడుతూ వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే సభను విజయవంతం చేయడం కొరకు ఈనెల 21న పెద్దపల్లిలో మాదిగ మాదిగ ఉపకులాల నాయకుల సన్నాక సదస్సు జరుగును ఇట్టి సదస్సుకు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయడం కొరకు ప్రతి గ్రామం నుండి మాదిగ నాయకులతో పాటు డప్పు తీసుకొని రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు కనకం శంకర్ ఉపాధ్యక్షులు అడ్లూరి గంగారం ఎనగందుల నాంపల్లి సంకనపల్లి లక్ష్మణ్ కలువల రాజు అంజయ్య తిప్పారంపు లక్ష్మణ్ ప్రవీణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లాకేంద్రంలో మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి



*:రాయికల్., జనవరి 16ప్రజా జ్యోతి*

జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం రాయికల్ పట్టణంలో స్థానిక వి ఎస్ గార్డెన్ లో ఎం ఎస్ సి మండల సమావేశం నిర్వహించారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణమాదిగ సారథ్యంలో వేలగొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్ మహా నగరంలో ఫిబ్రవరి 7 న భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి వేలాది గా తరలి వచ్చి విజయవంతం చేయడానికి ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ రానున్నారని ప్రతి గ్రామం నుండి డప్పు కళాకారులు, మాదిగ మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షులు బొనగిరి కిషన్ జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్ నియోజకవర్గ ఇంచార్చి పోడేటి సునీల్ మండల అధ్యక్షులు దోబ్బేల వేణు గోపాల్ మండల అధికార ప్రతినిధి పాలెపు సురేష్,మాజీ ఉప సర్పంచ్ భాపురపు నర్సయ్య, సీనియర్ నాయకులు తలారి రాజేష్,ఉద్యోగ సంఘం నాయకులు బొల్లె చిన్నయ్య మాదిగ సంఘం లింగపల్లి రాజేష్,దులూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## హోటల్స్ లో లిక్కర్ సిట్టింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

**పట్టణ సిఐ వరగంటి రవి**




*జమ్మికుంట,జనవరి16, (ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట పట్టణంలో నిర్వహించే బిర్యాని సెంటర్లు, మెస్ హోటల్స్ లలో ఎవరైనా లిక్కర్ సిట్టింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు అవకాశం కల్పించినట్లయితే హోటల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ వరగంటి రవి హెచ్చరించారు.. గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలో హోటల్స్, బిర్యాని సెంటర్ల నిర్వాహకులను పోలీస్ స్టేషన్ ఆవరణంలో సమావేశపరిచి బిర్యాని సెంటర్లలో, మెస్ హోటల్స్ లలో కేవలం భోజన సౌకర్య మాత్రమే కల్పించాలని అలా కాకుండా మద్యం అమ్మిన, సిట్టింగ్ కి అవకాశం కల్పించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, రాత్రి 10దాటితే షాపులన్నీ మూసివేయాలని కాదని ఎవరైనా చట్ట విరుద్ధంగా నిర్వహించినట్లైతే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని కౌన్సెలింగ్ ఇచ్చి అవగాహన కల్పించారు..

## మాజీసర్పంచ్ వేణు కుటుంబాన్ని పరామర్శించిన బీఎస్పీ నాయకులు..



*చిగురుమామిడి జనవరి 16 (ప్రజా జ్యోతి )*

:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ చెప్యాల వేణు గౌడ్ గత మూడు రోజుల క్రితం మృతి చెందడంతో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించినట్లు బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువ బీసీ నాయకులు,గుండెపోటుతో మరణం చెందారని తెలిసి బీఎస్పీ పార్టీ పక్షాన వారి యొక్క కుటుంబంను కలిసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారి యొక్క కుటుంబానికి పార్టీ పక్షాన అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా రైతు బీమా ఇన్సూరెన్స్ ఐదు లక్షలు వెంటనే వారి కుటుంబానికి ఇచ్చి ఆదుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నియోజకవర్గం అధ్యక్షులు వెలుపల రాజు,ఎలగందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో కళా బృందంల ప్రదర్శన

*జగిత్యాల, జనవరి16, (ప్రజాజ్యోతి )*

రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రమాదాల నివారణకై హెల్మెట్ ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆట పాటలతో కళాప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంవిఐ రామారావు అభిలాష్, జగిత్యాల డిపో మేనేజర్ సునీత, జిల్లా ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మాదాడి సుధాకర్ రావు, జగిత్యాల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఎగ్బాల్ జగిత్యాల డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు తస్లీముద్దీన్తె, ట్రాఫిక్ సిబ్బంది తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రాగులు పరశురాం గౌడ్మ, ఎములవాడ మహిపాల్,పలిగిరి రాజేందర్,ప్రవీణ్,రమేష్,పోచయ్య,అశోక్,రాజ్ కుమార్, ప్రకాష్, రమ్య, రాజేశ్వరీ పాల్గొన్నారు

## వ్యవసాయ సాగుకు యోగ్యం కాని భూముల సర్వే

**మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్**

*జమ్మికుంట, జనవరి16, (ప్రజాజ్యోతి ):*



రాష్ట్రప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయంకు సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించే కార్యక్రమంలో భాగంగా జమ్మికుంటల మండలంలోని సైదాబాద్, విలాసాగర్ గ్రామపరిధిలో గురువారం భూములను పరిశీలించారు.. సర్వే లో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాగుకు యోగ్యం కాని భూములు గుర్తించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తేలిపారు .ఇట్టి క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సాగు యోగ్యంకాని భూములను 21 వ తేదీ నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానించడం జరుగుతుందని తెలిపారు..శుక్రవారం మడిపల్లి, బిజిగిర్షరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో క్షేత్ర పరిశీలన జరుగుతుందని రైతులు అందుబాటులో ఉండాలని కోరారు...

## నూతన కార్యవర్గం ఎన్నిక



*కొడిమ్యాల,జనవరి 16,(ప్రజాజ్యోతి ):*

మండలం నాచుపల్లి గ్రామంలో దళిత సంక్షేమ సంఘం(9వ వార్డు )నూతన కార్యవర్గాన్నిగురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా తాండ్రాల వెంకటస్వామి,ఉపాధ్యక్షుడిగా బొడ్డెల్లి అజయ్,కోశాధికారిగా కొత్తూరి హరీష్,రైటర్ గా చిర్ర నవీన్ ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తాటిపర్తి శోభారాణి ఎన్నిక

*ప్రజా జ్యోతి: జగిత్యాల, గ్రామం బతికేపల్లి జనవరి,16*



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బతికేపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి శోభారాణి ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తూ పార్టీ బలోపేతానికికృషిచేస్తానని తెలిపారు..

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శన



*కొడిమ్యాల,జనవరి 16,(ప్రజాజ్యోతి ):*

మండలం పూడూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను గురువారం మాత శిశు జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.జైపాల్ రెడ్డి సందర్శించారు.జాతీయక్వాలిటీఅస్యూరెన్స్ఢిల్లీటీంఅన్నిజిల్లాలోసందర్శిస్తున్నసందర్భంగా రికార్డులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సందర్భంగాసిబ్బందికిపలుసూచనలుచేసాడు.క్లినిక్‌లో 105రకాలమందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని,రోజు వారిగా పరీక్షల నిమిత్తం ఎన్ని శాంపిల్స్ టి హబ్ కు పంపిస్తున్నారో వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించాడు.కార్యక్రమంలో వైద్యాధికారి డా.నరేష్,డా.పరమేశ్వరి,సిహెచ్ఓ రాజశేఖర్,హెచ్ఎస్ శ్యామ్,క్వాలిటీ మేనేజర్ నాగరాజు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను విజయవతం చేయండి

### – టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్



*కోరుట్ల జనవరి 16ప్రజాజ్యోతి ప్రతినిధి*

కోరుట్లనియోజకవర్గంలో శనివారం రోజున నిర్వహిస్తున్న నందమూరి తారక రామారావు 29,వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఎన్టీఆర్ 29,వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు యువత నాయకులు ,తెలుగు మహిళల నాయకురాలు, అందరూ కలిసి కట్టుగా పాల్గొని వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.నియోజకవర్గవ్యాప్తంగాకోరుట్ల,మెట్పల్లి,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో, వేముల కుర్తి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు, ప్రభుత్వ ఆసుపత్రులలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఆఫీస్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ మండల నాయకులు ఎక్కడ వీలుంటే అక్కడ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు.

## పోపా క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి- లక్ష్మణ్

*:జగిత్యాల, జనవరి 16ప్రజా జ్యోతి*



పద్మశాలి కులస్తులు జగిత్యాల జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్నారని,అందులో చాలా మంది పేదరికంలో మగ్గుతున్నారని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పోపా పద్మశాలి జిల్లా క్యాలెండర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ గారు ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..పద్మశాలీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ భావితరాలకు స్ఫూర్తి దాయకంగా ఉండాలని, ముఖ్యంగా యువత అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోపా జిల్లా పట్టణ అధ్యక్షులు కొక్కుల రాజేష్ , డాక్టర్ సాయికిరణ్, ఎంఈఓ వాసం భీమయ్య, చాప కిషన్, భోగ వెంకటేశ్వర్లు, భోగ గంగాధర్,ఏబీఎన్ రాజుగారు, గాదాసు రాజేందర్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఆకుపత్తిని శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు ,పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కుల బంధువులు, నాయకులు, తదితులున్నారు.

## జగిత్యాల జిల్లా , వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం



*జగిత్యాల ,జనవరి 16, (ప్రజాజ్యోతి )*

జగిత్యాల జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గప్రమాణస్వీకారమహోత్సవకార్యక్రమానికిరెడ్డిఫంక్షన్‌హాల్ కిముఖ్యఅతిథిగాహాజరైనూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. జగిత్యాల పట్టణానికి చెందినతుర్పాటిశంకర్ఇటీవలమరణించగాఫోటోగ్రఫికుటుంబభరోసాపథకంలో భాగంగా రాష్ట్రఅసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 1 లక్ష 60 వెలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే,ఛైర్మెన్లని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు కిషన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి రాకేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్,ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్, కోశాధికారి అంగరీ వంశీకృష్ణ,కార్యవర్గ సభ్యులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు

*కోరుట్ల జనవరి 16ప్రజాజ్యోతి ప్రతినిధి*



అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మారాజారెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు,రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు గురువారం వార్డులో అర్హత గల లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరి కొరకై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం వినతులను స్వీకరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వచ్చిన వినుతుల్లో రేషన్ కార్డులు అవసరం ఉన్నవారి కోసం ఇంటింటా సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు.వినతులు సమర్పించని వారికోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించేందుకు సమయం ఇస్తుందని తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అర్హులందరికీ సంక్షేమ అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్ ఉన్నారు.

## జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

*జగిత్యాల ,జనవరి16, (ప్రజాజ్యోతి )*



తెలంగాణా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా జగిత్యాల పట్టణానికి చెందిన జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి నియమితులయ్యారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా జీ, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకానికి సంబంధించిన ప్రతిపాదనను తక్షణమే అమలులోకి వచ్చేలా ఆమోదించారని రాష్ట్రమహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతా రావు తెలిపారు., గాంధీ భవన్ లో రాష్ట్రమహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా తాను నియామక పత్రం అందుకున్నట్లు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు. ఏఐఎంసీ అధ్యక్షురాలు ఆల్క లంబా జీ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాలు సూచనల మేరకు జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతంకై తన వంతు కృషి చేస్తానని విజయలక్ష్మి పేర్కొన్నారు. నాపై ఉన్న నమ్మకం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తాను చేసిన సేవలను గుర్తించి రెండోసారి నియమించినందుకు ఏఐఎంసీ అధ్యక్షురాలు ఆల్క లంబా జీ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, నియామకానికి సహకరించి, వెన్నంటి ఉంటూ సహకరిస్తున్న మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వడి నర్సింగారావు తో పాటు మహిళా కాంగ్రెస్ బాధ్యులకు, కాంగ్రెస్ పార్టీ, అనుబంధ విభాగాల కుటుంబ సభ్యులకు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రెండోసారి నియామకం తనకు మరింత బాధ్యతను పెంచిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కి పలువురు అభినందనలు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*మల్లాపూర్ డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:*



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేరళ రాష్ట్రానికి చెందిన రాజేష్ (52)అనేవ్యక్తి మల్లాపూర్ మండలకేంద్రంలోని మినీ గురుకుల పాఠశాల వెనుకాల మోతుకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగి పిల్లలు కాకపోవడంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవ జరిగి మానసిక క్షోభ అనుభవించేవాడని, పిల్లలు కాలేరని ఇటీవల భార్య తనకు దూరంగా వెళ్లిందని మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ చేసిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ ఎస్సై కే. రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# నీటినీ విడుదల చేసిన సీఎం ,ఇరిగేషన్ మంత్రి,ఎమ్మెల్సీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించిన విప్





**ధర్మపురి (జనవరి 16)ప్రజా జ్యోతి:**

నీటిని విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నాం.గోదావరిలో నీళ్ళు లేక పోవడంతో రైతుల సాగుకు ఇబ్బంది కలుగుతుందని, విప్ లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి,ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఒక టీఎంసీ నీటిని విడుదల చేయించిన సంధర్భంగా గురువారం రోజున ధర్మపురి మండలం ధమ్మన్న పేట గ్రామంలోని గోదావరి నదిని మండల నాయకులు,రైతులతో కలసి పరిశీలించారు.మొదటగా గోదావరి నదీమ తల్లికి పూజలు నిర్వహించి,నీటినీ విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్ర పటానికి మండల నాయకులతో కలసి విప్ లక్ష్మణ్ కుమార్ పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం ధమ్మన్న పేట లిఫ్ట్ ను ప్రారంభించి నీటిని విడుదల చేసారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గోదావరిలో నీళ్ళు లేక సాగుకు ఇబ్బంది కలుగుతుందని రైతులు తన దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని,వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి ఇక్కడి పరిస్థితిని వివరించి ఒక టీఎంసీ నీటిని గోదావరిలో విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని,ముక్కోటి ఏకాదశి పర్వదినం అయినప్పటికీ ప్రత్యేకంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఇరిగేషన్ అధికారులతో సమావేశమై నీటి విడుదల గురించి ప్రత్యేకంగా చర్చించడం జరిగిందనీ,అధికారులతో చర్చిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా ఏ ప్రాంతానికి ఎంత నీళ్ళ వాటకేటాయింపు పైన పోచంపాడు వద్ద నిర్వహించినసమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నీటి విడుదల కొంత కష్టమని అదే విధంగా ఒక టీఎంసీ నీటిని విడుదల చేసినప్పటికి గోదావరి లిఫ్ట్లు వరకు నీరు అందదని ఇరిగేషన్ అధికారులు చెప్పడం జరిగిందని, అయినప్పటికీ జీవన్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో ఇరిగేషన్ అధికారులతో ఏ పద్ధతిలో నీటిని విడుదల చేస్తే జగిత్యాల,ధర్మపురి ప్రాంతాలకు నీరు అందుతుందో తన అనుభవం ద్వారా వివరించడం జరిగిందినీ దానికి మంత్రి ఒప్పుకొని జగ్గసాగర్ నుండి నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,ఈ నేపథ్యంలో అధికారులు నీటిని విడు దల చేయడం జరిగిందని,ఈ సంధ ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, జనవరి 16, (ప్రజాజ్యోతి ).**

జగిత్యాల పట్టణ 6,7,8వ వార్డులలో కోటి 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు వార్డులలో శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్ లు కొలాగాని ప్రేమలత సత్యం, వల్లేపు రేణుక మొగిలి,మలవ్వ తిరుమలయ్య,కో ఆప్షన్ శ్రీనివాస్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్ పి ఛైర్మెన్ దావా వసంత సురేష్



**జగిత్యాల రూరల్, జనవరి16, (ప్రజాజ్యోతి )**

జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన కొత్త పెల్లి పద్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం అదే గ్రామానికి చెందిన ములాసపు శ్రీనివాస్ గత కొన్ని రోజుల కింద ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మన్ సదాశివరావు రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు ఆనందరావు మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ నాయకులు శేఖర్ తదితరులు ఉన్నారు.

# గ్రామ సభను ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారులకు మాత్రమే ఇళ్లను పంపిణీ చేస్తాం-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి(జనవరి 16)ప్రజా జ్యోతి:**



ధర్మపురి పట్టణ కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం రోజున పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 75 లక్షల రూపాయల విలువగల 75 కళ్యాణలక్ష్మీ షాదిముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 24 లక్షల 11 వేల 5వందల రూపాయల విలువ గల 82 సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేసారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నామని,ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి ఆగస్టు నెల నుండి డిసెంబర్ నెల వరకు 8కోట్ల 35 లక్షల 25 వేల 5 వందల రూపాయల విలువ గల 3706 సిఎంఆర్ఎఫ్ చెక్కులను,1 కోటి 59 లక్షల 25 వేల రూపాయల విలువ గల 85 LOCలను,10కోట్ల 10 లక్షల 18 వేల 812 రూపాయల విలువ గల 1061 కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,జనవరి నెల 26 నుండి ఇందిరమ్మ ఇళ్లు,నూతన రేషన్ కార్డుల జారి,రైతు భరోసా వంటి అమలు చేస్తామని,ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో గ్రామ సభను ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారులకు మాత్రమే ఇళ్లను పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తాను నిర్వహిస్తున్న పాల వ్యాపారంను విడువలేదు ఆ నాయకుడు-ధర్మపురి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

## కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సంఘ నరసింహులు @దోనూరు నరసింహులు..

**ధర్మపురి జనవరి 16ప్రజా జ్యోతి:**





వ్యవసాయంతో పాటు అనుబంధ పరిశ్రమతో ముడిపడి ఉన్న వ్యాపారం ఆయనది. రాజకీయ జీవితంలో కీలక నామినేటెడ్ పదవి వచ్చిన దశాబ్దాలుగా తాను నిర్వహిస్తున్న పాల వ్యాపారంను ఆ నాయకుడు విడవలేదు. అర్ధాంతంగా వచ్చి పోయే పదవుల కన్నా అందరిలో ఒకడిగా ఉంటూ, నామినేటెడ్ పదవి బాధ్యతలు నిర్వహిస్తూ పాల వ్యాపారం కొనసాగిస్తున్న సంగ నర్సింగ్ యాదవ్.. ధర్మపురి మండలం దోనూరు ఒక వ్యవసాయ అదారిత గ్రామానికి చెందిన సంఘ నరసింహులు @దోనూరు నరసింహులు కరుడుగట్టిన కాంగ్రెస్ వాది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ఆయనకు ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ కీలక వైస్ చైర్మన్ పదవి కి స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నామినేట్ చేశారు.నరసింహులు ది వ్యవసాయ కుటుంబం,కులవృత్తి గొర్రెలు,మేకల పెంపకం,గత పది సంవత్సరాలుగా దోనూరు,తీగల ధర్మారం,పునరాస గ్రామాలలో,పాలను కొనుగోలు చేసి ధర్మపురి పట్టణంలో ఇంటింటికి తిరిగి (పాలవాడకం )విక్రయిస్తుంటాడు. 50నుంచి 60 లీటర్ల వరకు పాలడబ్బాలను తన ద్విచక్ర వాహనం ద్వారా పట్టణానికి తెచ్చి అమ్ముతుంటాడు. కీలక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి నామినేటెడ్ అయినా,తన పాల విక్రయ వృత్తిని బంద్ చేయకపోవడంతో,ఎంతో మంది నిరుద్యోగ యువకులకు నరసింహులు వృత్తి స్పూర్తిని గా చర్చ నెలకొంది.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో.. స్వర్గీయ దేవాదాయ శాఖ మాజీ మంత్రి రత్నాకర్ రావు హాయంలో ధర్మపురి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడిగా నరసింహులు కొన్ని రోజులు కొనసాగాడు.వచ్చి పోయే పదవుల కన్నా ప్రజలతో మమేకమై జీవించడమే తనకు ఇష్టమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు చెబుతున్నారు.

## సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రివర్యులు



**జగిత్యాల బ్యూరో జనవరి 16 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన "బాయినర్ లక్ష్మణ రావు " ఈనెల 13వ తేదీన స్వర్గస్తులైనారు. మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" తో పాటు "సుధాకర్ రావు" మాజీ జ్.పి.టీ.సి "రామ్మోహన్ రావు" సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలపడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి రాజేశం గౌడ్




**జగిత్యాల బ్యూరో జనవరి 16 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా మల్యాల వాస్తవ్యులు కరబూజ కిరణ్మయి ఈనెల 7వా తేదీన స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు జి రాజేశం గౌడ్ తో పాటు ప్రతాప్ గురువారం వారి నివాసంలో వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి . మరియు వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# సౌదీ బాధితుడి గురించి స్పందించిన సీఎంఓ

**జగిత్యాల బ్యూరో జనవరి 16 ప్రజా జ్యోతి:**



GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (NRI) DEPARTMENT

WIRELESS MESSAGE CRASH UNCLASS

TO
THE EMBASSY OF INDIA, RIYADH, SAUDI ARABIA
THE SECRETARY, MINISTRY OF EXTERNAL & OVERSEAS INDIAN AFFAIRS, GOVERNMENT OF INDIA, NEW DELHI

FROM
THE CHIEF SECRETARY TO GOVERNMENT, TELANGANA, HYDERABAD

FAX/WIRELESS MESSAGE NO. [illegible] DATED: 16.01.2025

PRAJAVANI GRIEVANCE ID NO. IS [illegible] [.] IT IS TO INFORM THAT SRI KUKKALA CHINNA BHEEMAIAH S/O. SRI KUKKALA DHARMAIAH R/. H.NO.4-5-94, GANESH VEEDHI, JAGTIYAL (MANDAL & DISTRICT), TELANGANA STATE HAS WENT TO SAUDI ARABIA FOR LIVELIHOOD AND WORKING AS A WORKER IN A COMPANY (RESIDENT ID NO. IS (IQAMA) NO.2513984824 [.] RECENTLY HE HAS LEFT THE COMPANY AND BECAME AS AN IRREGULAR EMIGRANT VALIDITY OF HIS VISA AND IQAMA WAS EXPIRED, HE IS UNABLE TO COME BACK TO INDIA DUE TO OVERSTAY / IMMIGRATION VIOLATION [.] MEANWHILE, HIS SON SRI KUKKALA SUNIL HAS EFFECTED CANCER, URGENTLY HE HAS UNDERGO WITH BONE MARROW TEST (COPIES ENCLOSED) HIS FATHER PRESENCE IN INDIA IS ESSENTIAL TO THE FAMILY TO SELL THEIR PROPERTY WHICH IS IN THE NAME OF KUKKALA CHINNA BHEEMAIAH AND HE HAS TO ARRANGE BONE MARROW FOR HIS SON[.] HE IS THE HOLDER OF INDIAN PASSPORT NO. U5653108 [.] FAMILY MEMBERS HAVE REQUESTED THE ASSISTANCE OF THE GOVERNMENT TO COORDINATE WITH THE LOCAL AND EMPLOYER COMPANY TO SETTLE THE ISSUE AND ISSUE EMERGENCY EXIT AND REPATRIATE SRI KUKKALA CHINNA BHEEMAIAH FROM RIYADH, SAUDI ARABIA TO INDIA [.]

THE CONTACT NUMBER OF SRI KUKKALA CHINNA BHEEMAIAH IN SAUDI ARABIA IS: 00966 599506737 AND SRI NARSAIAH A FRIEND OF SRI KUKKALA CHINNA BHEEMAIAH AND HIS CONTACT NUMBER IS: 0096656 3852915 AND SRI GAJULA NARESH, SOCIAL WORKER IN DAMMAM IS CO-ORDINATING IN SAUDI ARABIA AND HIS CONTACT NUMBER IS: 0096653 1342625 AND SMT. KUKKALA GANGA LAXMI WIFE OF THE EMIGRANT IN INDIA AND HER CONTACT NUMBERS ARE : 99084 26385 AND 0091 87907 59024 [.]

THE EMBASSY OF INDIA, RIYADH, SAUDI ARABIA, IS REQUESTED TO TAKE NECESSARY STEPS TO CO-ORDINATE WITH THE LOCAL AUTHORITIES AND EMPLOYER COMPANY SETTLE THE ISSUE AND ISSUE EMERGENCY EXIT AND REPATRIATE SRI KUKKALA CHINNA BHEEMAIAH FROM RIYAHD, SAUDI ARABIA TO INDIA [.]

THE MINISTRY OF EXTERNAL & OVERSEAS INDIAN AFFAIRS, GOVERNMENT OF INDIA, IS REQUESTED TO PURSUE THE MATTER WITH THE EMBASSY OF INDIA, RIYADH, SAUDI ARABIA [.]

FOR CHIEF SECRETARY TO GOVERNMENT

Copy to:

The Head of MEA Branch, Hyderabad (with a request to pursue the matter with the Embassy of India, Riyadh, Saudi Arabia)

The Collector and District Magistrate, Jagtyal District.

Smt. Kukkala Ganga Laxmi W/o. Sri Kukkala Chinna Bheemaiah R/o. H.No. 4-5-94, Ganesh Veedhi, Jagtiyal (Town & District), Telangana State, India.

వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలో చిక్కుకున్న జగిత్యాల పట్టణానికి చెందిన కుక్కల చిన్న భీమయ్యను ఇండియాకు వాపస్ తెప్పించాలని అతని భార్య గంగ లక్ష్మి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) స్పందించింది. సాధారణ పరిపాలన శాఖ – ప్రవాసీ భారతీయుల విభాగం (జీఏడి – ఎన్నారై) ముఖ్య కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, సౌదీ అరేబియా రియాద్ లోని భారత రాయబార కార్యాలయానికి 'వైర్ మెసేజ్' పంపారు. భీమయ్య కుమారుడు సునీల్ కు 'బోన్ మారో' (ఎముక మూలుగు) మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్యను సౌదీ నుంచి అత్యవసరంగా తెప్పించాల్సి ఉంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి 'ఎక్స్' లో చేసిన విజ్ఞప్తికి రియాద్ లోని ఇండియన్ ఎంబసీ స్పందించింది. సౌదీ లోని సామాజిక సేవకులు గాజుల నరేష్, మీర్జా బేగ్, మహ్మద్ ఫారూఖ్ అహ్మద్ లు స్థానిక అధికారులతో, ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

**జగిత్యాల జనవరి 16 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 18న నాడు జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ తెలిపారు. ఈ మేరకు వారు గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ లోని ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జరుగు ఇంటర్వ్యూలకు జిల్లాలోని యువత హాజరుకావాలని సత్తమ్మ వెల్లడించారు.

## చిపెల్లి రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**జగిత్యాల జనవరి 16 ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ చీపెల్లి రవీందర్ కుటుంబాన్ని గురువారం నాడు జిల్లా కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పరామర్శించారు. బిజెపి నాయకులు చీపెల్లి రవీందర్ మాతృ యోగం చెందారు. ఆయన తల్లి గంగమ్మ (70) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, యం పి డి ఓ కందుకూరి రవిబాబు, వివిధ పార్టీల నాయకులు ఏసి ఎస్ రాజు, ముష్కరి బాలాజీ, మ్యాన మహేశ్, వీరబత్తిని అనిల్ కుమార్, మహ్మద్ రఫీ, ఆముద రాజు తదితరులు చిపెల్లి రవీందర్ ను పరామర్శించి ఓదార్చారు. కాగా రవీందర్ స్వగ్రామమైన కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో వారి తల్లి గంగమ్మ అంత్యక్రియలు నిర్వహించగా బంధుమిత్రులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.